క్లుప్తంగా

బాధితుడికి పరామర్శ


జాన్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి

నల్లగొండ: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాటికొండ జాన్‌రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించారు. జాన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

కేతేపల్లి: మండలంలోని భీమారం గ్రామంలో ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పెట్రోలు బంక్ నిర్వాహకుడు బడుగుల నరేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంపసాటి కృష్ణ, నోముల రామకృష్ణ, గొల్ల అనిల్, గడ్డం బుచ్చయ్య, కీసిరి శ్రీనివాస్, అర్వ కిరణ్, శ్రవణ్, అశోక్, మల్లు రమేష్, యారా బాలస్వామి ఉత్తర్ల బాబు, గడ్డం నరేష్, సొడం వేణు, బాలస్వామి తదతరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చండూరు: మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కారింగు సువర్ణ (50) ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.12,200 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ , ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ , వడ్డేపల్లి గోపాల్ గౌడ్, సరికొండ వెంకన్న, చనగాని కిరణ్, మాదగోని శ్రీనివాస్, పందుల వెంకన్న, బోడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

రామగిరి(నల్లగొండ): బెల్టు షాపులో మద్యం అమ్ముతుండగా తిప్పర్తి పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో గంట నాగరాజు కిరాణ షాపులో 43 క్వాటర్ విస్కీ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు డి.రాజు తెలిపారు.

ఇన్‌చార్జ్ ఎంపీపీగా వెంకటేష్‌గౌడ్



మర్రిగూడ : మర్రిగూడ ఎంపీటీసీ ప్రస్తుత వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్‌ను ఇన్‌చార్జ్ ఎంపీపీగా నియమించినట్లు ఎంపీడీఓ జి.చినమునయ్య బుధవారం తెలిపారు. గత నెల 31న మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై ఎంపీటీసీలు ఏర్పాటుచేసిన అవిశ్వాసం నెగ్గిన విషయం తెలిసిందే. నూతన ఎంపీపీ ఎంపిక జరిగే వరకు వెంకటేష్‌గౌడ్‌ను ఇన్‌చార్జ్‌గా ఎంపీపీగా నియమిస్తూ జెడ్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఏకశిలపై వెలిసిన శ్రీభవాని రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శిరసవాడ భిక్షం, ఉపాధ్యక్షుడు మలిగిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజు గౌడ్, కోశాధికారి ఎడ్ల కాశయ్య, కార్యవర్గ సభ్యులు మామిడి సత్యనారాయణ, నాయకుల సత్తయ్య, రమేష్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు


అభివాదం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం

నకిరేకల్: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ నకిరేకల్‌లో బుధవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత తొలిసారి నకిరేకల్‌కు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. పన్నాలగూడెం చౌరస్తా నుంచి సాగిన ప్రదర్శన మెయిన్ సెంటర్ మీదుగా సభా వేదిక వద్దకు సాగింది. ఓపెన్ టాప్ వాహనంపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. దారి పొడవునా టపాసుల మోతలు, నేతలపై పూల వర్షం కురిపించారు.

కనులపండువగా రాములోరి కల్యాణం

నల్లగొండ టూటౌన్: శ్రీరామనవమి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని వీటీకాలనీ శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామగిరి రామాలయం, క్రాంతినగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాసగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పిల్లి రామరాజు, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : శ్రీరామనవమి సందర్భంగా నకిరేకల్‌లో సీతారాముల కల్యాణ వేడుకలు బుధవారం కనుల పండుగగా జరిగాయి. నకిరేకల్‌లోని రామలింగేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో జరిగిన కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. వేద పండితులు జిగురు లక్ష్మీనర్సింహమూర్తి, వెంకటేశ్వరమూర్తి, మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కల్యాణ మహోత్సవాలు జరిగాయి. ఆయా ఆలయాల చైర్మన్లు ఉప్పల రమేష్, వనమా వెంకటేశ్వర్లు, గజ్జల సూర్యప్రకాశ్, పైళ్ల శశిధర్‌రెడ్డి, ప్రతినిధులు వీరవెల్లి రఘునాథ్, బోనగిరి వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, కోటగిరి శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని బండపాలెం, కేతేపల్లి, భీమారం, చీకటిగూడెం, కొర్లపహాడ్ తదితర గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బండపాలెం గ్రామంలో గుట్టపై వెలిసిన సీతారామచంద్ర స్వాముల విగ్రహాలను డప్పుచప్పుళ్లు, మేళతాళాల మధ్య కిందకు తీసుకువచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై దేవతామూర్తుల విగ్రహాలను ఉంచి ఆలయ కమిటీ చైర్మన్ మారం భిక్షంరెడ్డి దంపతులు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. బండపాలెం, కొండకిందిగూడెం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎ.కేశవరెడ్డి ఎ.జోగిరెడ్డి, చందా సైదులు, చందా శ్రీనివాస్, ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్, నాయకులు బి.దయాకర్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, ఎ.మహేందర్ రెడ్డి, గుత్త మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని పురోహితులు వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య-అంజమ్మ దంపతులు, జెడ్పీటీసీ తరాల బలరాములు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు.


నల్లగొండ : రామగిరిలోని శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణంలో పాల్గొని స్వామి వారికి మొక్కుతున్న మంత్రి కోమటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి


నకిరేకల్: శ్రీరాముడి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, భక్తులు, అర్చకులు


రామగిరి ఆలయంలో భక్తులకు మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు


నల్లగొండ టూటౌన్: శ్రీదేవిభూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

నార్కట్‌పల్లి మండలంలో..

నార్కట్‌పల్లి : శ్రీరామ నవమి పర్వదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. చిట్యాల మున్సిపాలిటీలో శివాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. నేరడలో శ్రీఅంల్వార్ల సహిత శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీసీతారామాంజనేయ లక్ష్మణస్వామి విగ్రహాలకు వెండి కిరీటం, గొడుగులను ఆ గ్రామానికి చెందిన చెరుపల్లి గోవర్ధన్, కృష్ణవేణి అందజేశారు. ఆలయ నిత్య పూజ నిధికిగాను ముషం వేణుమాధవ్-నిర్మల యాభై వేల రూపాయలు అందజేశారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. గురుజాల రామాలయంలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాలతోపాటూ అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త మారం సువర్ణ, పాల్వాయి ప్రశాంత్‌రెడ్డి-రాధ, చామల రామచంద్రారెడ్డి-లత, మారం విజయ్‌కుమార్‌రెడ్డి-సునిత దంపతులు, ఉత్సవ నిర్వాహక ప్రతినిధులు మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ ఆలకుంట్ల వెంకన్న, మారం భరత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మారోజు వెంకటాచారి, కందుకూరి భీష్మాచారి, మూఢ రమేశ్, కుర్ర వెంకయ్య పాల్గొన్నారు.


కనగల్ : పగిడిమర్రిలో ..

చండూరు మండలంలో..

చండూరు: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం చండూరులోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వంశ పారంపర్య ధర్మకర్తలు, అర్చకులు కందాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు చక్రాచార్యులు పూజలు నిర్వహించారు. కల్యాణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న దంపతులు, పద్మశాలి సంఘం పట్టణ గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న దంపతులు, స్వర్ణకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు కటకం రమేష్ దంపతులు, కుంభం లక్ష్మణ్ దంపతులు, కుంభం రాజు పాల్గొన్నారు.

మునుగోడు: మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీకటిమామిడి గ్రామ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గంధంవారిగూడెంలోని సామీరీ పంచానన దివ్యపీఠంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మర్రిగూడ: మండల కేంద్రంతోపాటు రాజాపేట తండా, శివన్నగూడ, దామెరబీమనపల్లి, తానేదారుపల్లి, ఇందుర్తి గ్రామాల్లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల వద్ద బుధవారం శ్రీరామనవమి సందర్భంగా రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, ఎంపీటీసీ వెన్నమనేని శోభారవీందర్‌రావు, మాజీ సర్పంచ్‌లు మునగాల సుధాకర్‌రావు, నల్ల యాదయ్య, పానుగోటి విజయరామారావు, పిట్టల శ్రీనివాస్, పాత్లావత్ రాజేందర్‌నాయక్, పందుల రాములుగౌడ్, రఘు, శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్: సాయి మందిరంలో..


కేతేపల్లి: బండపాలెంలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


బీట్ మార్కెట్ రామకోటి స్థూప ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు


చిట్యాల: నేరడలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


నల్లగొండ పట్టణంలోని కనకదుర్గ కాలనీలో..


కట్టంగూర్: శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..


నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో..


శాలిగౌరారం : గురుజాలలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు


చండూరు : కల్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ


నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో..


రామగిరి ఆలయంలో భక్తులకు పానకం పోస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు


మర్రిగూడలో..


కట్టంగూర్ : శివాంజనేయ స్వామి ఆలయంలో..

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ప్రచారం


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చండూరు: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పిన్నింటి నరేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, శివర్ల యాదగిరి, పోలే సురేష్, మందడి రాంరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, హరీష్, రఘు, రాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నల్లగొండ టూటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు పని చేయాలని బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు కంకనాల నాగిరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శక్తి కేంద్రం, పట్టణ కమిటీ సభ్యులు, వివిధమోర్చాల అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పని చేసి బీజేపీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేవిధంగా చొరవ తీసుకోవాలన్నారు. నల్లగొండ పట్టణ పరిధిలో అత్యధిక ఓట్లు పోలయిన బూత్‌తో ఆ బూత్ అధ్యక్షుడికి సొంతంగా రూ.50 వేలు ఇస్తానని ప్రకటించారు. సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిల్ల కాశమ్మ, పెరిక మునికుమార్, ఏరుకొండ హరి, బాబా పాల్గొన్నారు.

అయోధ్య పట్టు వస్త్రాల సమర్పణ


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న కమిటీ సభ్యులు

నల్లగొండ టూటౌన్: శ్రీరామనవమి వేడుకల సందర్భంగా పట్టణంలోని పాతబస్తీ 12వ వార్డు హిందూపూర్‌లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి అయోధ్య శ్రీరామ మందిరం నుంచి తెప్పించిన పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు పూజారికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, బీజేపీ జిల్లా ముఖ్య అధికార ప్రతినిధి పెరిక మునికుమార్, సట్టు శంకర్, నరేందర్, వెంకటేశ్వర్లు, పెరిక వెంకన్న, హరినాథ్, హరిప్రసాద్, హనుమాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు బుధవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, ఊర ఎల్లయ్య, సతీష్, వెంకన్న, జానకమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ చిట్యాల మున్సిపాలిటీలోని వెంకటాపురం(ఆరో వార్డు)లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అవిశెట్టి నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, వెంకన్న, రాములు, విజయ్, కిరణ్, లింగస్వామి, గణేష్ పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి

మర్రిగూడ: సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్ ఈ నెల 19న భువనగిరిలో నామినేషన్ వేయనున్నందున కార్యకర్తలు భారీగా తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, అబ్బనగోని యాదయ్య, పల్లె నరసింహ, మానుపాటి యాదయ్య, ప్రకాశ్, నరేందర్, గుణగోని నగేష్, సోమయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా తిరుకల్యాణ మహోత్సవం


రామాలయంలో స్వామివారి కల్యాణానికి హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా తిరుకల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. రెండో భద్రాద్రిగా పేరొందిన రామగిరి రామాలయంలో అశేష భక్తుల నడుమ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కలెక్టర్ హరిచందన పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా మంగళ వాయిద్యాలతో ఆలయానికి తీసుకొచ్చారు. పురోహితులు, అర్చకుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణం రమణీయంగా జరిగింది. కల్యాణం అనంతరం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి

రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం స్వామి ఊరేగింపు సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, దంపతులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం దంపతులు

చిట్యాల: పట్టణంలోని పదో వార్డు అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం శ్రీసీతారామాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు కనులపండువగా నిర్వహించారు. దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు, హోమం, శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు శిలివేరు మౌనికశేఖర్, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఉత్సవాల నిర్వాహకులు దాసరి నర్సింహ, దాసరి వెంకటేశ్వర్లు, తీగల కిరణ్‌కుమార్, గండమల్ల శేఖర్, దాసరి భిక్షం, తీగల శివ, పురం ప్రశాంత్, దాసరి కృష్ణ, వల్కి ఊషిరాం పాల్గొన్నారు.